








# అమెరికాలో ముగిసిన "నాట్స్" వేడుకలు

ఓర్లాండో : అగ్రరాజ్యంలో తెలుగు సంబరాలు ఘనంగా ముగిశాయి. ఓర్లాండోలో జరిగిన 'నాట్' సంబరాలు ఆట పాటలు, గానా బజానాలతో అంగరంగ వైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ వేడుకలు చివరి రోజు సాంస్కృతిక కర్యాక్రమాలతో హోరెత్తించాయి. కీరవాణి సంగీత కచేరిలో ప్రవాసాంధ్రులు ఓలలాడారు. 2011 'నాట్స్' వేడుకలు న్యూజెర్సీలో జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు వేదికైన ఫ్లోరిడా రాష్ట్రంలోని ఓర్లాండో పట్టణం తెలుదనంతో నిండిపోయింది. అమెరికాలోని 50 రాష్ట్రాల్లో ఉన్న ప్రవాసాంధ్రులంతా ఈ వేడుకలకు విశేషంగా తరలి వచ్చారు. ఈ మధురానుభూతులను మరచి పోలేమని 'నాట్స్' వేడుకల్లో పాల్గొన్న తెలుగు వారు మురిసి పోయారు. రెండేళ్లకోసారి జరిగే ఈ వేడుకలను ప్రతీ యేటా నిర్వహిస్తే ఇంకా బావుంటుందని వారు అభిప్రాయపడ్డారు.